# ఆర్తరక్షామణీశతకము.

శ్రీమదిందిరారమణచరణారవిందసేవా తత్పరుండును, శ్రీకులగామఘుగనివాస
వాస్తవ్యుండును, శిష్టపాలకకులశ్రేష్ఠుండును, దేవరాజంశ సంజాతుం
డును, శ్రీ చినరామకృష్ణార్య పౌత్రుండును, శ్రీ రాధాకృష్ణార్య
పుత్రుండును నగు

## శ్రీ అనంతరామయ పట్నాయక

కవివరునిచే రచింపబడినది.

పబ్లిషరు:

## కురుకూరి సుబ్బారావు,

## సరస్వతీ బుక్ డిపో, బెజవాడ.

బెజవాడ: ఆంధ్రవాణీ ముద్రాక్షరశాలయందు
ముద్రింపబడినది.

1935.

కాపీరైటు రిజిష్టర్డు ]

[0-2-0.

# శారదాస్తవము.

సీ॥ శారదోన్మేష శశ్వద్భావనసంజాత
సురుచిరవక్త్రి యే సుందరాంగి
లలితగానవిలాస విలసితవల్లకీ
కలితహస్తాబ్జ యే కంబుకంఠ
సాంద్రచంద్రవిలాస సముదిత చంద్రికా
హాససంకలిత యే యంబుజాక్షి
విపులవిద్యుల్లతావిలసితలావణ్య
కలితసంహనన యే కీరవాణి

గీ॥ సకలసద్గుణరాశియే చంద్రగంధ
మొల్లవిద్యల కాలయ మే వెలంది
యట్టి గీర్వాణి యలివేణి యజునిరాణి
చెలగి మత్కావ్యసంసిద్ధ జేయుగాత.



# ఆర్తరక్షామణీశతకము.

శా॥ శ్రీకాంతాహృదయప్రకీర్ణజలజ శ్రీభాస్వదుద్యత్ప్రభా
లోకేశప్రతికూలశైలవిసద్వృద్ధశ్రీవప్రాభవా
నేకస్ఫారలసద్ఘనాఘనరితోన్మేషప్రతీకప్రభా
లోకామ్నాయచతుర్విపాక వనమాలీ యార్తరక్షామణీ! ౧

శా॥ భూతాఘేశగుణప్రభాసితదిశాభాగ్యైకలోకస్తుతా
వీతద్రోహదురంతమర్మదలసద్విఖ్యాతిసర్వంసహా
ధూతక్లేశవికీర్ణదైన్యవిపులద్వేలాభ్రజంఝానిలా
తీతా సర్వజగత్ప్రకాండ యఘుభేదీ యార్తరక్షామణీ! ౨

మ॥ సుమనప్రోర్థితనిర్వికల్పగుణరాశీ నీవినోదంబు లే
క్రమము న్బొల్పక మోహసంభృతవికీర్ణభ్రాంతిచేతస్కులై
రమితప్రాభవు లప్రమేయు లజరుదప్రోద్గ్రశాఘేశులుఁ
దమము న్వీడనివారి కెట్లోద వనంతా యార్తరక్షామణీ! 3

మ॥ పరగ న్పూర్వభవంబున న్గల మదప్రావీణ్యదుష్కర్మసా
గర నభ్యంతరభాగమం దఖిలనుగ్రక్లేశవీచీపరం
పరలం జిక్కితి నీదుపాదముల దాప న్గానచే నిత్తరిన్
వెరపు న్మాన్పి దరింపజేయు మిక తండ్రీ యార్తరక్షామణీ! ౪

# ఆర్తరక్షామణీశతకము.

మ॥ తరిమైన న్గని బ్రోతు వంచనుట వా♦స్తవ్యంబునం దీవు నా
దరము న్గాని యవస్థల న్బడు టనాథ♦క్లేశముల్గావె నీ
పరమప్రీతి దొలంగియుండు టది బో♦ల్ప న్బ్రిగ్యలోపంబు తె
ల్లరయ న్నీకరుణం దొలంగితివి దే♦వా యార్తరక్షామణీ! ౫

మ॥ నిరతి న్మృత్కలితప్రకీర్ణ కనకో♦న్మేషంబును న్బోలె నీ
పరమోద్వేలలసత్కటాక్షవిమల♦ప్రవ్యక్తభావంబు ని
ర్భరకౌటిల్యరసప్రమాదయుతమై ♦ బల్దీవు లొండె న్గుణా
కర! నింకేది తెరంగు దెల్పు మకలం♦కా యార్తరక్షామణీ! ౬

శా॥ సర్వావస్థలచే నభేద్య మగు సం♦సారంబును న్బోల్పగా
ఖర్వక్లేశవికీర్ణమానసవిలస♦త్పాశావిలగ్నంబు బల్
దుర్వారోగ్రతరప్రమాదయుతమున్ ♦ దుర్వృత్తికి న్మూలమున్
నిర్వాణప్రతిబంధకంబు గొను దం♦డ్రీ యార్తరక్షామణీ! ౭

శా॥ ఆపద్విశ్వములెల్లయు న్బ్రబలె మ♦త్ప్రాణంబులు న్నొవ్వగా
నీపట్లం దెరగేది గన్గొనను దం♦డ్రీ నీయుపేక్షస్థితిన్
లోపంబుల్ నెలకొంటి బోల్పవు దయా♦లోపంబు లాద్యంతమున్
లోప ల్పెట్టిన హాని గల్గు నయవే♦దీ యార్తరక్షామణీ! ౮

మ॥ పదిలంబుం జనజేయరా వలతి యా♦పద్బంధుఁడా గావె నీ
బదను న్బోవ దలంపు జేసితి నసం♦భావ్యంబు గాకున్న నే
డిది సందర్భముగాదె నీవలన దం♦డ్రీ బోల్పరా దింతకున్
గుదురాగాదె దయావిలోకనస్వయం♦భూ యార్తరక్షామణీ! ౯

మ॥ కడుపార న్భజియించినన్బలె మదీ♦య క్రూరకర్మంబులన్
గడు బాపంబులు నిండియుండె నిరయ♦గ్రాసంబులం జేకొనన్
గడువు న్నీవల్పనే లేశమాత్రము నిను ♦ న్గాంక్షింప లేనట్టి బల్
జడుఁడ న్నన్నిట బ్రోవు దీనజనపో♦షా యార్తరక్షామణీ! ౧౦

శా॥ ఓకారుణ్యపయోధి నాయడరు ♦ వోవంజేయ వెన్నైన బల్
గాకి న్వోలె మెలంగితి న్నిఖిలము ♦ న్గాంక్షించి బల్రీతులన్
నాకు న్నీవల్పుడ నంత దుర్యశము నే ♦ నార్జించితిన్ దీని ను
ద్రేకంబున్ దగ దేను దీనుడను దం♦డింపి యార్తరక్షామణీ! ౧౧

శా॥ దేవా! బ్రోవు మటంచు మ్రొక్కులిడినన్ ♦ దైన్యస్థితు ల్బాపగా
నీవెల్లన్గని నేర్పున న్గారత లె♦న్నో దీర్చిన మున్నిన్నికల్
దీపుల్ నన్నిటిలోన జేకొనుచు నే♦దో జూతుమంచి యెయ్యెడన్
దీవిం దప్పిన నింద్యమొందె దఘభే♦దీ యార్తరక్షామణీ! ౧౨

మ॥ యెరవు న్గొన్నగలాపము న్బలె వినిం♦ద్యోద్యోగనద్ధిష్ణులా
పెరవారి న్వలనొప్ప నిర్దయులన♦ప్రేమానురాగంబు లే
విరివిన్ దాల్పగ నేరవి ట్లనిశ మీ♦పున్గాక నొందేది నా
కరయ న్గన్పడ దియ్యెడ న్నయవిలో♦కా యార్తరక్షామణీ! ౧౩

మ॥ శరణార్థిం దయమాలియుంటివి ననున్ ♦ సర్వేశ నీసత్కృపా
శరధి న్మిల్కులు వేయున ట్లలతియున్ ♦ సందర్భముల్గాగ నా
దరమొప్పన్ జనజేయవే మిగుల ♦ నాపద్బంధుడా నన్ను నీ
బిరుదుల్ యెల్లజగద్వికీర్ణము స్వయం♦భూ యార్తరక్షామణీ! ౧౪

మ॥ అపరాధంబులొనర్చితి న్మిగుల దా♦నన్ జిత్రగుప్తాహ్వయ
ప్రభు లేరీతి లిఖింతురో శమను లో♦పన్ నైజ మెట్లుండునో
కపటాత్మీయు లనేకకింకరమనః♦కాపేయము లోబల్పరా
దభయస్థం బిడిమొల్లబ్రోతువొ విధా♦తా యార్తరక్షామణీ! ౧౫

శా॥ కాకి న్వోలె జగంబులన్ దిరిగి మ♦ద్గ్రాసంబు గన్గొన్న బల్
గాకి న్గన్గొను దిక్కుమాలితి మదిన్ ♦ గొంతైన గాపేయ మీ
దిక్కు న్గల్గ దశేషదైన్యవితతిన్ ♦ దాల్కొంటి నా కియ్యెడన్
జేకూర్పన్ దలపొప్పదే యఘవిదా♦రీ యార్తరక్షామణీ! ౧౬

మ॥ అకలంకస్థితి లేక నస్మదఖిల♦ప్రారంభముల్ దప్పులై
మిగులన్ దత్కలితప్రమాదవితతు ♦ ల్మిన్నంది బాధించె న
న్నకలంకస్థితి నొందజేసి నయము ♦ న్నాపట్ల సంధించి నా
వికలత్వంబు దొలంగజేయు మఘభే♦దీ యార్తరక్షామణీ! ౧౭

మ॥ పరగ న్విశ్వము లొక్కతీరున భవ♦త్ప్రావీణ్య సందర్భముల్
యరుదంద న్గొని బంతుల క్లైలమి స♦న్యాభేదము ల్గాక ని
ర్భరచాతుర్య వినోదము ల్గలయ నే♦ర్పారంగ నాడింతు వీ
సరణి న్బోల్పగ నేర్తు రెవ్వ రఖిలే♦శా యార్తరక్షామణీ! ౧౮

మ॥ అతినిందాన్వితదుర్యశంబు బలె దే♦వా నీగుణశ్రేణి సం
తతకౌటిల్యరసప్రమాదయుతమై ♦ తత్పూర్వసంబంధవి
శ్రుతరాగప్రమదానుకూలసుగుణ♦స్థైర్యంబులు న్వీడె నే
డిది నీకుం దగవౌన చెల్పు మిక తం♦డ్రీ యార్తరక్షామణీ! ౧౯

శా॥ కన్నార న్ననుగాంచి విన్నపము లా♦కర్ణించి నాదప్పులన్
మన్నింప న్పరమాత్మ నీవెకద బ్రే♦మన్నీవ కైల్గొన నా
దీనత్వంబు హరింపఁబూనొకను దయా♦ర్ద్రీభూత! రక్షింప నీ
కన్న న్వేరొనఁగూడునే నయవిలో♦కా యార్తరక్షామణీ! ౨౦

మ॥ చిరకారుణ్య మెలర్ప దైన్యవితతుల్ ♦ చేజేతల న్వోవగా
కరుణాలోకన మించుక న్నిడి శుభో♦త్కర్షంబులం జేయు నీ
బిరుదుల్ నిండె నజస్రమున్ దిశలనె♦ల్లన్ బోల్ప నాద్యంత మీ
వరకు న్ననన్విన లోభ మెంచు మిక దే♦వా యార్తరక్షామణీ! ౨౧

శా॥ లోనన్ యాదిదొలంగునంతవరకే ♦ లో నిట్లు బ్రార్థింతు నం
చాన న్వెట్టి ప్రతిజ్ఞ జేసితి దిశా♦శాంతంబు నిండార నీ
లోన న్గా దని గొంతసే పవుసటం♦చున్ లోభ మిక్లైల నీ
వున్నట్లున్న దెరంగు తెల్పవె స్వయం♦భూ యార్తరక్షామణీ! ౨౨

శా॥ నీలో నైజము నే నెఱుంగ నలతి ♦ న్నేర్పార నాశక్తికిన్
పీలైనంత వివేక మాత్మ నిడి ని ♦ న్నేమారు ప్రార్థించితిన్
నీలోపం బని నెన్నజాల నయము ♦ న్నేర్పార జింతింపుచున్
బాలన్ముంతువో నీళ్ళదోతువో మహా ♦ త్మా యార్తరక్షామణీ! ౨౩

మ॥ కలుషోదంచితకాననోజ్జ్వలలస ♦ త్కాలానలాభీల సం
కలితోద్యద్విషసర్గవిశ్రుతవిపా ♦ కపాగ్నిశాఖీశ బా
ల్పలర న్భక్తవికీర్ణనీరధి యన ♦ ల్పాబ్జపత్రీదీప్తిప్రభా
వలసన్మానిత మానిహృత్కలిత దే ♦ వా యార్తరక్షామణీ! ౨౪

మ॥ తరుణం బియ్యది దోసినం దగవుగా ♦ దాద్యంతము న్బొల్ప నీ
పరతంత్రం బఖిలప్రయుక్తము తుది ♦ న్బాటింపరాదయ్యె నీ
పరమప్రీతిదొలంగ కస్మదఖిల ♦ ప్రాపిస్యాదైన్యావళుల్
పరగన్ద్రుంపు మపారసద్గుణకలా ♦ పా యార్తరక్షామణీ! ౨౫

మ॥ దినముల్గడ్చితి విట్లు నాయెడ వి ♦ ఘ్నుల్ నెన్నంగ నైజంబులున్
గొనసాగె న్నిపుడింతవట్టు తుదకు ♦ న్నీలొక్కన్నమార్గంబు లే
దనయంబు న్నిను వేడినందు కిఁకమీ ♦ ద న్నగ్గుగాకున్న నీ
నెనరుందాల్పవె నాయెడన్మిగుల దం ♦ డ్రీ యార్తరక్షామణీ! ౨౬

మ॥ అరుదయ్యె న్భవదీయ సద్గుణములె ♦ ల్ల న్బొల్పనేరం దయా
పరుఁడంచు న్నిని నమ్మిగొల్చితి నహా ♦ రహ్రగ్వ్యథల్ జూచినన్
దెరగుల్ జేయకసుశ్రితం బిటుల నా ♦ త్మోద్దేశ్యము న్నిల్పి నీ
సరసన్గూర్పు మశేషదీనజనపో ♦ షా యార్తరక్షామణీ! ౨౭

మ॥ మునునేజేసినదుష్కృతంబు లవి నె ♦ మ్ముల్ నెల్లయు న్నిండె నం
చనుమానింప గుణంబుగా దరయ దు ♦ శ్చారిత్రము ల్మిక్కిలిన్
మనమార న్గొను నస్మదీయులను సౌ ♦ మ్యత్వంబుల న్గూర్చి నే
డనుకూలింపవె నాయెడం దగునె దే ♦ వా యార్తరక్షామణీ! ౨౮

మ॥ సదుపాయం బెటులైన జేయవు దయా♦సామ్రాజ్య నీ కెన్నడో
మది సందర్భము గాక జేయు దల పే♦మాత్రంబు నాపట్ల లే
దు తు దిన్నలు కెట్టులౌనో మిగుల♦న్వేదింపరాకుండె నే
డిది సందేహము గాగజేసితివి తం♦డ్రీ యార్తరక్షామణీ! ౨౯

శా॥ భాస్వత్కోటిసహస్రతేజవిలసద్భ♦వ్యోన్నతప్రక్రియా
శశ్వత్ప్రస్ఫుటకాంచనాంశుకది♦శాశాంతప్రదీప్తోజ్వలా
విశ్వప్రార్థితవాహినీవలయ ♦ విశ్వోపేతభాస్వద్దయా
భాస్వద్విశ్రుతపాదపంకజ విధా♦తా యార్తరక్షామణీ! 30

మ॥ అతిబాధ ల్దాలగించి నీ వవనిలో న♦న్నోర్చితు వెల్లం దయా
తతసమ్మోద మొనర్చి సంతతవినో♦దక్రీడలు న్మీర నీ
యతనంబు న్వెలిగాక సద్గుణవిలో♦కప్రాప్తి నిండ న్మహో
న్నత సర్వజ్ఞులజేయనే నయవిధా♦తా యార్తరక్షామణీ! 3౧

మ॥ పరుల న్వేడిన నేమినార్థకము నీ♦పట్లున్నికల్గాక నా
కిరువంక ల్జన దెట్లు నెమ్మనము నో♦లి న్నీయుపేక్షాబ్ధిలో
తెరుగంజాలక ముల్కల న్గొనుచు మున్♦దాల్కున్న కర్మోర్ము లి
ట్లరయ న్బన్గొనె న్బ్లుబ్రోతువో మహా♦త్మా యార్తరక్షామణీ!

మ॥ పెరవాడం చని నైజముల్గొని నెపం♦బుల్ నాయెడ న్గల్గె ని
ర్భరదోషప్రతు లాత్మజుల్మిగుల యా♦పత్పూర్ణులు న్గాగ నా
దరమొప్పం జనజేయు తండ్రిబలె నో♦దార్పందలం పొప్పదే
కరుణాసింధు యమేయభక్తజనలో♦కా యార్తరక్షామణీ! 33

మ॥ ముఖరంగంబును నొవ్వ నాశిరము ది♦మ్ముల్గల్గి బాధింప నే
నఖిలప్రార్థితసన్నుతుల్ నెరపి దీన♦ న్గోర్కెసిద్ధింప నీ
ముఖరంగధ్వను లే నెరుంగను నిజ♦మ్ముల్నాగ నాపట్ల వే
రొక నైజంబును గల్గకుండఘవిదారీ ♦ యార్తరక్షామణీ! 3౪

మ॥ చెడువార్తల్విని సైపఁగాహృదయముం♦జెల్వారె నాకున్మనం
బెడబాయం జన దెల్లదోషములు లెడ♦న్బొంపొందుచుం ద్రోహసం
దడి లీలల్బెనఁగొంటి నింకిది మహా♦త్మా దీర్చి యెట్లైననా
యెడరున్బోవఁగ జేయుమియ్యెడ నగ♦న్యా యార్తరక్షామణీ! ౩౫

శా॥ శారీరంబు లనిత్యముల్ యెటు లవస్థ♦ల్దీర గాపాడి నన్నీ
ఘోరారణ్యవినోదినై యలరతి♦న్నాకన్ను వృద్ధిక్షయ
ప్రారంభంబు లకర్మజంబు లోగి సం♦ప్రాప్తంబు గాకున్న నిం
పార న్నిల్వవు గల్మిలేము లోగి దే♦వా యార్తరక్షామణీ! ౩౬

మ॥ కరుణాసింధువికీర్ణ భక్తవిలస♦త్కల్పద్రుమా నాయెడన్
గరువమ్యొ న్భవదీయసత్కృపవిలో♦కప్రాప్తకాలంబు నే
డెరవు న్గన్పడ దీయుపేక్ష గొనినన్ ♦ దైన్యస్థితుల్దీరునే
పరమప్రీతిదలిపన్ బ్రోవు నయదీ♦పా యార్తరక్షామణీ! ౩౭

శా॥ ఆపద్బాంధవ వేడితి న్ననయు నీ♦యాపత్ప్రపంచంబు నా
కేఁ పట్టుం దొలగించి గావు మిపు♦డింకన్ సందియంబేల నే
ప్రాపున్గన్పడ దిట్టిహాన్యగతికి ♦ న్బ్రాతుండనై తి న్భవ
త్కాపేయం బిలుఁడ జేయుము విధా♦తా యార్తరక్షామణీ! ౩౮

మ॥ అవకాశంబును గల్గకుండ నొకవే♦ళ న్నీకు సశ్రాంతముల్
సవిశేషప్రతిబంధకంబులనినన్♦సందేహమున్గాన నీ
వు వచోదానమొసంగి దైన్యతతి లా♦వుల్దీర్చి రక్షింపవే
నివిపత్కీర్ణము వోవునట్లు గుణరా♦శీ యార్తరక్షామణీ! ౩౯

మ॥ నిరతిన్నే నొనరించు బాతకములె♦న్నో లెక్కకున్వల్లలే
దరయ న్నొవ్వ వెటులైన తత్కలది సం♦దర్భంబు గాకున్న నే
తెరగున్బ్రోచితి వెందరి న్మికుల మ♦ద్బోటుల్లుఁదలంపొప్పదే
ని రమావల్లభ దెల్పవే భయవిదా♦రీ యార్తరక్షామణీ! ౪౦

శా॥ ఆపద్బాంధవ దాపు నీవని మదిన్ ♦ దర్శించితి న్నాని నీ
కాపేయంబుదలంప వేరొకవిధి ♦ స్తత్త్వమున్నొందె నిం
కేబాధిపు న్దని దాల్మి కల్గు నిది నీ ♦ లోపంబునన్ గాదె నీ
పీపట్లన్నని బ్రోవుమయ్య యఘభే♦దీ యార్తరక్షామణీ! ౪౧

మ॥ పరమార్థంబున కిచ్చ జేసి మిగుల ♦ న్బల్గాకినై యున్న నా
దురవస్థ ల్దొలగింప గూడని విధు♦ల్దోతెంచె నీసందునన్
బరికింపన్మను గోరలేద సదులాభ♦ప్రాప్తియు న్దాన నీ
దరికిం దోయవె నమ్మితిన్ యఘవిధూ♦తా యార్తరక్షామణీ!

శా॥ బాధల్మిక్కిలి నాయెడ న్బ్రబలె నే♦ర్వారన్ దయాదేకమా
వాతందోయకు నమ్మి నీవిపుల వా♦త్సల్యంబుల న్బోలు నీ
లో తెల్లననుగొంటి నియ్యెడ దయా♦లోపంబు లేకుండుటన్
గాదే వేడితి వేదవేద్య నయలో♦కా యార్తరక్షామణీ! ౪౩

శా॥ యేకాలంబునకైన నీకృపకు బ్రా♦తుప్రిందొదు నం చాత్మయం
దేకధ్యానవిధు ల్దొలంగక మదిన్ ♦ ధైర్యస్థితి న్దల్లి నే
బెక్కుల్ జేసితి బ్రార్థనల్ దలపు నా♦పై నిల్పి రక్షింపు నీ
దిక్కున్ లోపము లెన్నక న్నయవినో♦దీ యార్తరక్షామణీ! ౪౪

మ॥ కరుణాలోకన మించుక న్వశముగా♦క న్నుండుమార్గంబు లే
కరణి న్దలిన దెల్ల వైన్యవితతు ♦ ల్దారింప న న్నిప్పు డిం
కరయ న్నీతలపొప్పుకున్న విధము ♦ న్దన్నుట్టి సర్వాత్మ నే
దెరగున్దన్నడ దెందు ని న్నవిన వినో♦దీ యార్తరక్షామణీ! ౪౫

మ॥ వెలసె న్నీకడునాజ్ఞ లోకవితతి ♦ న్నిశ్రాంతమై గ్రిమ్ముచున్
గలయ న్బోల్పగ లోవెలిన్నగడి యే♦కగ్రీవమై సల్లడల్
బలురీతు ల్గానసాగె నీవశము లో♦పల్మీరి యెల్లన నా
కిల నల్లాడునె నొక్కసారె యఘభే♦దీ యార్తరక్షామణీ! ౪౬

మ॥ సమయం బియ్యది గాదన న్వలదు మున్ ♦ సర్వేశ నిన్వేఁల్పగా
సమయావస్థ లెఱింగి జేసినవిధుల్ ♦ సందేహము ల్గావు నీ
సమయంబున్ జనజేతు వంచని దురా♦శ ల్గూడ దెంతైన నా
కమితంబు ల్వల దీవు గన్గొను విధా♦తా యార్తరక్షామణీ ! ౪౭

శా॥ నాకున్ దైన్యవిధుల్ దెరల్చి మిగుల ♦ న్నానాటికిన్ అంబుదో
ద్రేకంబు న్బలె నావరించె తుదకున్ ♦ బల్దోహవిశ్రాంతమై
నీకున్ మ్రొక్కెద నీనయప్రథిత♦నిర్ణిద్రాశుగప్రోద్ధతిన్
లోకాతీత తొలంగజేయవె కృపా♦ళూ యార్తరక్షామణీ ! ౪౮

శా॥ గాథల్ నీయెడ జెక్కుచున్నలిగ ని♦క్కంబెట్టు గాదందు బల్
బాధాప్రేరితు లెందరెందరము నీ ♦ పాదాశ్రితు ల్గాగ మ
మ్మాదార్చ న్బని నీదెకా కొరులు నెమ్మన్ప్రోచువారేరి నా
కేదైన న్నొకదారి జూపు మిక తం♦డ్రీ యార్తరక్షామణీ ! ౪౯

మ॥ పరితోషంబు మనంబున న్గానవు నాప♦ట్లింక క్రోధంబు ని
ర్భరమై యున్నది నీకడ న్మిగుల దు♦ర్భావంబున న్నేనె గా
కొరులు♦న్నన్గొను మన్ని దీపుల వి♦కీర్ణద్రోహులన్నెల్ల నే
కరణి న్బ్రోచితి వట్లెనన్ను మకలం♦కా యార్తరక్షామణీ ! ౫౦

శా॥ వాదంబు న్బనిగాదు నా కిపుడు నీ♦వాక్యంబు విన్నంత నే
బాధ ల్గలిగిన నోర్తుగా కని మనం♦బార న్నుపేక్షింప నీ
వీ దిక్కు న్బరికింపకుంటివి మది ♦ న్వేరొండు నైజంబొ ? నే
డేదైన న్నొకమాట దెల్పు మిక తం♦డ్రీ యార్తరక్షామణీ ! ౫౧

మ॥ పరమాత్మా వెలిజేసి న న్నొకని యా♦పత్పూర్ణుని న్గాగ నా
తెరగు న్నీవిటు లుండజేసితివి నిం♦ద్యోపేతుడౌ గావె నీ
పరమప్రీతి దలిర్పబ్రోవవు నన♦ల్పక్లేశసంపూర్ణునిన్
వెలిపింతైనను మాన్ప వీసరికి తం♦డ్రీ యార్తరక్షామణీ ? ౫౨

శా॥ నే నీనాటికి నాదు వాగ్వ్రతతు లెంతేని బ్రార్థనల్గాగ నే
గన్నార న్గనుగొన్న దెల్లయును భవత్కల్యాణరూపంబుగా
గ్రన్న న్నేల సౌందర్యు చెల్వు లొగి దేవా నిన్ను కేల్మోడ్పుగా
నిన్ను న్గొల్చితి బ్రోవవే భయవిదారీ యార్తరక్షామణీ! ౫౩

మ॥ తెరపై నల్లడ బొమ్మల న్నిడి తమస్త్రైకప్రభాకీర్ణ సం
భరితప్రాభవ మెల్లయున్ గరపి నేత్రానంగ దత్కూటమిన్
గరమొప్పం దొలగించు నర్తకు బలెన్ గాజేతు వెల్లన్ చరా
చరజీవప్రకరంబుల న్గుణవిభూషా యార్తరక్షామణీ! ౫౪

మ॥ అతిలోభంబు దవుల్కొన న్నమితసామ్రాజ్యంబుల న్గూర్చి సం
తతధర్మజ్ఞులు గాని మూఢుల బలెన్ ఘోరంబుగా బుణ్యసం
పదల న్గల్గియు నేరికి న్నిడవు నీపుణ్యమియు న్మర్గ్గ యు
న్నతధర్మంబు దొలంగగూడునె సగర్వా యార్తరక్షామణీ! ౫౫

మ॥ తరుణంబున్ సమకూడదో తలపునన్ దాత్పర్యము న్గాదొ నీ
కరుణ న్గల్గదె నేము నీహృదయసంకల్పంబ దెట్లున్నదో
తిరము న్గాని యవస్థ గల్గినదొ నే తెల్లిన బోల్ప న్మహా
దర మొప్పం దొలగించి ప్రోవు పరమాత్మా యార్తరక్షామణీ!

మ॥ చెలిలోనన్ గల మాసవృత్తులె మనస్థైర్యంబునున్ బాసి నీ
మరుగుం జొచ్చితి నియ్యెడ న్మిగుల నస్మద్దైన్యము లోవ నీ
వర కేదైన కటాక్షము న్నిడవ దావంబైన నీసందునన్
తరము న్గానిదికాదు నీ కిది మహాత్మా యార్తరక్షామణీ! ౫౭

మ॥ చపలుండన్ జడుడన్ ఖలుండ నమితక్రూరుండ సంభావ్యుడన్
గపటస్తోయవినోదవిశ్రుతిగుణాకర్ణైకదుర్జాతుడన్
అపకారప్రతిబంధకుండ నవని న్నత్యంతధూర్తుండ నీ
యపకృత్యంబుల నెల్ల సైతువొ యమేయా యార్తరక్షామణీ!

మ॥ మును నీలోపల నాత్మబంధువులె నేము♦న్నాక సర్వేశ నో
పినరీతు ల్గని దైన్యసంతతుల రూ♦పుల్మాపి రక్షించి తీ
వు నయంబేది తలంప నీదెస నిమ♦గ్నింప న్గుణంబేది నా
కనుకూలుండవు గావొ దెల్పు మకలం♦కా యార్తరక్షామణీ! ౫౯

మ॥ అవనిం దామరసప్రసూనరసధా♦రాస్ఫారలోకంబు ల
న్నవయు న్గానక తత్పదస్థలి మ♦నస్థైర్యంబును న్వీడి తే
బవలుం గుర్విమ్మరు మందకంబుబలె నీ♦భాస్వత్కృపారాశి నే
నవిసీతి న్గాని పోల్పనైతిని వి♦ధాతా యార్తరక్షామణీ! ౬౦

మ॥ దిర మొప్ప న్గడు శౌర్యసాహసమహా♦ధైర్యప్రభావస్థితుల్
గర మొప్పారగ బల్మి కల్మి మృదుత్వ ♦ గ్గర్వంబు బల్గొప్పలుం
బరగ న్మార్దవశక్తియుక్తు లలతి♦ప్రాబల్యము న్గాన నీ
సరికె న్నీకని నమ్మి గొల్చితి క్షితీ♦శా యార్తరక్షామణీ! ౬౧

శా॥ లోకాధీశ సమస్తలోకవితతుల్ లోకేశులుం లోకులుం
నాకేశస్తుత యొక్కసారె తెగి న♦న్యాలోకను ల్గాక నే
లోకు ల్గన్పడ కెట్లలోకు లగుటం నా♦లో నగల్పాంత మం
దేకగ్రీవమున న్వెలుంగ దఘభే♦దీ యార్తరక్షామణీ! ౬౨

శా॥ దుర్భావజ్ఞుడ నేను నిర్దయగుణా♦కల్పుండవు న్నీవు నే
గర్భస్థుండను నేను గోటిలకళా♦కల్పుండవు న్నీవు బల్
నిర్భాగ్యుండను నే ననింద్యమగు♦భాగ్యోపేతుడా నీవు నా
దుర్భ్రాంతస్థితులం దెరల్పు మఘభే♦దీ యార్తరక్షామణీ! ౬౩

మ॥ అపరాధి న్నని నింద్యమొందితి మ♦హాత్మా ప్రాక్పరిభ్రాంతిచే
నపవాదంబులుగల్గె గాన గుణదో♦షప్రక్రియల్ సూడ కీ
విపరీతప్రతిబంధకంబువలనం వే♦యేల నాపట్ల నీ
కపటభ్రాంతి దొలంగకుంటి వకలం♦కా యార్తరక్షామణీ! ౬౪

శా॥ దేవా నాయపరాధముల్ సయిపవే◆న్నోర్చి దీవుల నోర్పల్పగాఁ
నీ వెందెందున బ్రోచినట్టులె విప◆ద్విశ్వప్రమాదంబులన్
దీవిం దూలిన నన్ను గాఁకొనవి దెం◆ద న్నాప్రిక్రుతంబౌనె నా
యావిన్నీవడక గాని ప్రోవవు నగ◆న్యాయా యార్తరక్షామణీ! ౬౫

శా॥ భోగేచ్ఛన్పడి కొన్ని నా ళ్ళకట ని◆న్నోర్పల్ప కజ్ఞానినై
లోకేశస్తుత యిట్లు వేడితి దయా◆లోకంబునన్ లోపముల్
నాకుం జీవల్బడకుండజేయవె యనూన◆ప్రాగ్వ్యథల్ జూడకే
నా కీపట్లు దరింపజేయుము విధా◆తా యార్తరక్షామణీ! ౬౬

మ॥ పలురీతుల్ భువనంబు లొక్కటతటి◆లోప ల్ద్రోతు వొక్కప్పుడున్
వెలికిం దీతు వసంఖ్యులై కలయ నీ◆వు న్నేరికి న్గానరా
వలతి న్నోర్పగ బ్రోతు వెల్లయును దే◆వా నీకృపారాశిచే
పలుమా రియ్యెడ నీవినోద మఖి◆లేశా యార్తరక్షామణీ! ౬౭

మ॥ పరమానంద మెలర్ప జేసితివి లో◆పం బేమియు న్గాక నీ
వర కెల్లప్పుడు నీసమానపుల దే◆వా నాయెడ న్నూడదే
పరమప్రీతి వలపఁ వేడిన నసం◆భావ్యస్థితుం జేసి నీ
కరుణ న్నీడతి నాయెడ న్దయవిలో◆కా యార్తరక్షామణీ! ౬౮

మ॥ భవదీయామృతమాయలం బడి వినో◆దభ్రాంతచేతస్కులై
వివశత్వంబు దవులొ్కన న్నిగుల సం◆జ్ఞల్గాగ బ్రహ్మాదులున్
అవని న్నీలతిదో్రయుబొమ్మలక్రియ ◆ న్నస్వస్థులై యేదియున్
నవగాహంబు గొనంగజాలరు మహా◆త్మా యార్తరక్షామణీ! ౬౯

మ॥ గుణివో నిర్గుణివో గణింపగల ప్ర◆గ్వ్యక్తనిశ్రాంతులై
వినుతప్రాభవ నీకృతంబు దెలియ న్నీ◆భ్రాంతులు న్గాక స
ద్గుణులై యున్నను నిన్ను బోల్పక వియో◆గుల్గారె యోగీంద్రులె
ట్లనకే మాంద్యము నొంది రార్యజనలో◆లా యార్తరక్షామణీ! ౭౦

మ॥ ఏవో తప్పులు చేసియుందు నవియు♦ద్దేశింపగాబోల ది
ట్లేవో కల్గిన నింతజేసితివి నీ♦లోపంబు గల్గెం దయా
భావగ్యుండవు నీవెగా కొరుల బో♦వన్వాడియగా నెట్లు నో
దేవాదేవ హితప్రమోద యఘభే♦దీ యార్తరక్షామణీ! ౨౧

మ॥ తడ విట్లుం జనజేసినం దగునె నీ ♦ తాత్పర్యము న్దెల్ప ని
య్యెడ నన్ను న్వినవెగ్గుసేయుసది నా♦లోనంత వీక్షింప నె
య్యెడ గాన న్వినవెందు నస్మదఖిల♦క్లేశప్రమాదంబు లే
వడుపుం ద్రోతువా నీవె తండ్రి గతి దే♦వా యార్తరక్షామణీ! ౨౨

మ॥ తలపన్నేరని యాపద ల్గలిగె మ♦త్ప్రాచీన కర్మస్థితుల్
వలనో లేక పు డేను జేసినవో దే♦వా యెట్లు ప్రార్థించినన్
దెలియంగరా దఖిలేశ నీయెడల ను♦ద్దేశంబు నెట్టిన నీ
దలపు న్నాయెడ నిల్పినం జను నతి♦తా యార్తరక్షామణీ! ౨౩

మ॥ సమయావస్థ లెఱుంగరా దితరసా♦హాయ్యంబులు న్వల్లగా
దు మనంబారగ గానుకల్వలదసా♦ధ్యుల్ సాధ్యుల న్గాడదీ
విమలోద్యోగప్రభుత్వ మిట్లాదవి నీ♦వున్బ్రోతువెల్ల న్వీడం
బము లల్పప్రభులందె గల్గు గుణక♦ల్పా యార్తరక్షామణీ! ౨౪

మ॥ అననిన్ ద్రిమ్మరిగేల్యుగంబున న♦నూనస్థైర్యమునొప్పలనో
కృ వికీర్ణంబగు వేఁడువు న్నలమికొంచ♦ద్దాని గీల్కొన్న మా
నవు నేర్పారగ బ్రోచినప్పలె తుదన్బ్రా♦ష్టంబున్నిల్పియుం
టివి నఱప్రోయ కథోముఖంబునను తం♦డ్రీ యార్తరక్షామణీ! ౨౫

మ॥ నిను దీనావను డంచు నెన్నిరి బుధుల్ ♦ నిక్కంబుగా దియ్యెడన్
వినగన్ జొప్పడకున్న దీవిషయము♦ల్విశ్వాత్మ మద్దైన్యముల్
జనిన న్గాక మనంబున న్మిగుల వా♦త్సవ్యంబునున్గాడ దీ
పని నీకల్పడదేమొ తెల్పు గుణక♦ల్పా యార్తరక్షామణీ! ౨౬

శా॥ దేవా మత్ప్రతిబాధలున్విధికృత • స్థైర్యంబులై యుండి నా
యావిర్గళితనంతకున్ విడువ కీ•ట్లత్యద్భుతం బయ్యె నీ
భావం బియ్యెడ గల్గకున్న తుదకు • న్బద్ధోపమున్గాదె నీ
లోవెత్తిం దొలగించి ప్రోవు మఘభే•దీ యార్తత్రాణమణీ! ౭౭

మ॥ ప్రతినిత్యంబు మదీయగర్భపరి•పోషావస్థ లెల్లన్ సము
న్నతి నస్మద్ప్రతివద్విధానములుగా•గన్ నేర్చితిన్గాని నా
యతనంబు న్భవదీయపాదములనం•కన్ న్యార నూహింప లే
దు తమోగ్రస్థితి దీర్పవే సుగుణవే•దీ యార్తత్రాణమణీ! ౭౮

మ॥ శరణన్న న్స్వమదీనుల న్విసువక•శ్శీఘ్ర రక్షించి నే
డరుదయ్యె న్గుణరాశి సద్గుణుల జూ•డనొప్పల నట్లుండి నే
తెరగైనం దొలగింప బూనితివి నిం•ద్యోపేతుడన్గాదె నీ
సరస స్వల్పమె నన్ను జేయు మఖిలే•శా యార్తత్రాణమణీ! ౭౯

మ॥ అపరాధప్రతిబంధకంబులై మద•ప్రాప్తైక నామప్రియ్యముల్
విపరీతప్రతికూలనింద్యములై మ•ద్విఖ్యాతవిశ్వంబులున్
అపచారప్రతికల్పవర్గములై స•స్మద్భాగ్యసంకర్ణముల్
కపటోపాయమె మద్వినోద మకళం•కా యార్తత్రాణమణీ! ౮౦

మ॥ నెరిదప్పం దగదిట్లు నాయెడల సం•నైజంబులు న్వేరుగా
గరమావల్లభ అస్మదీయయెడ దిం•కన్ గోవనాశేనుసం
చరయ న్గాదిది బోలునే నయవిశే•షప్రావ్యలాసంబు లే
కరణి న్నిన్ను దొలంగ నయ్య గుణలో•కా యార్తత్రాణమణీ! ౮౧

మ॥ నిరతి న్నిలగూర్కమేరగలసం•చు న్నన్నిక న్గొత్త సే
తరము న్గాదిది నమ్మజాలను మహా•త్మా నిక్రమం చెంట కీ
సరస న్నిల్చిన యస్మదీయవినుతుల్ శ్రావ్య•స్థితుల్ గావె లో
తరయన్ సంశయ మీవిశేషము మహా•త్మా యార్తత్రాణమణీ!

మ॥ తనరెన్నీకృప నెల్ల దీవులను జూ♦డంజూడ దైన్యప్రభా
జనులందున్నవిభాసె నే నిడుము లందన్ ♦ సాజమున్నాగ నీ
మనమందుం గల నైజముల్ దెలిసె న♦న్నీ మారు రక్షింపకుం
డిన నిష్కల్మషు డంచనం జనునె తం♦డ్రీ యార్తరక్షామణీ! ౭౩

మ॥ దురితప్రాప్యులు నీకృపావితతికిం ♦ బాల్కన్నది న్వింటి నీ
వర కెం దెందరు దెల్పినం దగునె దే♦వా నియజాండంబులం
దరయన్నన్నవి గాగ జేసిన విధం ♦ బెల్ల న్నయోగ్యంబు లే
నరణి నోర్చెల్పగ బ్రోవుమయ్య యఖిలే♦శా యార్తరక్షామణీ! ౭౪

మ॥ నరులుం జేయు సుకృత్యమప్కృతము లెం♦న్నన్నగ్గి బల్వేషముల్
బరగ న్గొల్ప వినంగ నుద్యమము లే♦పారంగ సంధించి బ
ల్వురు నాపాపాత్ముల జనప్రియముగా జరుపును♦గ్రీన్నారలీల ల్విసన్
పరమక్లేశము గల్గె బ్రోవు పరమా♦త్మా యార్తరక్షామణీ! ౭౫

శా॥ దేవా దేవకులాగ్రగణ్యు డని ముం♦దెబ్బంగన్ నినున్ వెల్విరో
భావింపం బొరనన్మదీయ జెవులన్♦న్నల్మరు నీయంశముల్
నీ నెల్లున నయుంబు పీడవు తుది♦న్నీచిత్రము న్గాన నిం
కే నెట్లు న్గని ప్రోతువో భయవిదా♦రీ యార్తరక్షామణీ! ౭౬

శా॥ దుర్యోపాయములం దవుల్కని మదో♦ద్రిక్తుండనై యుంటి నే
దుర్యోగం బుపసంహరింపకె మహా♦దుర్వార్తిక న్నిర్మలమై
దుర్యోగస్థితి దాల్చితి న్వరపు దో♦రంబయ్యె నీపట్ల నా
దుర్యోగంబు దొలంగజేయు మఘభే♦దీ యార్తరక్షామణీ! ౭౭

మ॥ చెదలు న్బట్టిననన్నువు న్బలె న శే♦షవ్యాధు లత్యంతమున్
బాదివె న్నీతి దగుల్పడ న్మసుల నె♦మ్మిన్నోర్వ విశ్రాంతమున్
గుమరె మదృపుగిటంగాంచె నను నిం♦కీప ల్లుపేక్షింపగా సి
కదియే ధర్మగుణాంబు దెల్పు మఘభే♦దీ యార్తరక్షామణీ! ౭౮

మ॥ భవదీయాద్భుత మాయలన్ దగిలి వి♦భ్రాంతస్థితోపేతులై
వివశత్వంబు దవుల్కొన న్మిగుల న♦జ్ఞు ల్గారె బ్రహ్మాదులున్
దివిషద్భవ్యు లజస్ర మేను దురితా♦భోగక్రియాలోలుడన్
అవినీతి న్నిను నెంచగా వశమె దే♦వా యార్తరక్షామణీ! ౮౯

మ॥ కలయన్మారిన వృక్షశాఖ గొన నం♦టన్బ్రాకి నిల్వల్ల సం
చలనంబు న్గొను దుర్బలున్బలె చ♦ర్చింపంగనట్లూర్ధ్వ సం
కలితుం జేసితి నేమరుం దొలగ♦కుండ న్గావు మెల్లైన నీ
దలపు న్వీడిన హాయి గల్గును విధా♦తా యార్తరక్షామణీ! ౯౦

మ॥ మును నీలోపల నాత్మబంధువులె నే♦ము న్గానక సర్వేశ నో
పినరీతి న్గని దైన్యసంతతుల నే♦పుం దీర్చి రక్షించి తీ
వు నయం బేది దలంప నీదెస వినిం♦దోద్దేశము న్గాదె నీ
వినుతప్రాభవ మెందు వోయె నిక తం♦డ్రీ యార్తరక్షామణీ! ౯౧

మ॥ నెరసె న్నిగుణరాసు లెల్ల జగముల్ ♦ నేర్పార నీసత్కృపా
పరమప్రోద్ధితరాశి మాత్రము విలో♦పంబయ్యె నెట్లుంచినన్
పరితోషం బొనరించి దీనులెడ నా♦పద్బాంధవం బుంచి ని
ట్లరయ న్గాక దయాత్ముడం చనరె దే♦వా యార్తరక్షామణీ! ౯౨

మ॥ నిరతి న్నీపదపంకజప్రణుతు లే♦ను న్నేర్చి నట్లెల్ల నా
తురతం జేసితి దప్పుగావు నయము ♦ న్నేర్పారగా దీని వే
కరణిం జేతువొ నీమనం బలతి ♦ గాన న్వల్ల లేదింక నీ
దరికిం ద్రోయుము మపారదుర్ణయవిధూ♦తా యార్తరక్షామణీ! ౯౩

మ॥ తెరగేదైనను దెల్ప వీసరి కన♦ల్పోద్దేశము న్వీడ నా
దరము న్గాని యవస్థకు న్దలయగా♦థ ల్పెక్కులు న్గలైనో
పరమోద్దేశము లేక నిట్లు నెపము ♦ ల్పల్కారు నీకబ్బెనో
అరయన్ రా వెటులైన సద్గుణనిధా♦నా యార్తరక్షామణీ! ౯౪

మ॥ శరణన్న న్ననియెల్ల దైన్యతతులం జేసేతల న్బ్రోచి నీ
సరస న్గొల్వ ననుగ్రహ ల్గరపి నా సందింతలోపంబులన్
బరగంజేసితి విట్లు నియ్యెడ ననం భావ్యంబునున్నాదె నీ
పరమప్రీతిదొలంగ కుండు నయదీపా యార్తరక్షామణీ! ౯౫

మ॥ కొనలంటె న్భవదీయసద్గుణము లేకగ్రీవమై నల్గడల్
వనధిన్బ్రోలె విపత్పరంపరలు దేవా నన్దవుల్కొన్న నే
గుణము ల్గన్పడ వెట్లు గ న్గొనిన నాకు న్గాని మార్గంబె నీ
కనుకూలంబగు ధర్మమార్గ మకలంకా యార్తరక్షామణీ! ౯౬

శా॥ లావుల్ జెల్లెను ధైర్యముం దొలగె లీలల్ సన్నమయ్యె న్మహో
దీవిందూలె జరాభరంబు దగిలెన్ దైన్యంబు నిండారె నా
జీవంబుల్ చలనంబులయ్యె గడు దేజం బంతయు న్మాసె నా
కేవంక న్గని ప్రోతువో యఘవిదారీ యార్తరక్షామణీ! ౯౭

మ॥ గణుతింపన్వశమానె నేరికి భవత్కారుణ్య బల్దీవు లె
ల్లను నీవిశ్వము లంతటన్ వెలసె నిట్లావంత ని న్బ్రోల్పజా
లను నీకుం దలపోయునట్టి విధు లెల్ల న్గాననేరన్ కృపా
వనధిం దేల్పవె దీనుడ న్మగుల దేవా యార్తరక్షామణీ! ౯౮

మ॥ నను బ్రోల్పం దలపొప్ప దేని దెలుపన్నాపట్ల సందేహమే
వినుతప్రాభవ నీకటాక్షవితతుల్విశ్రాంతము న్గాన నీ
వని సర్వంబును నమ్మికొల్చితిని దేవా నామనంబార నే
డనఘా యెట్లు సముద్ధరింతువొ మహాత్మా యార్తరక్షామణీ! ౯౯

మ॥ అవని న్వేంకటరాధగూత్మజుడ నంతయ్యాఖ్యుడన్ బ్రహ్మ స
ద్వంశుండ న్భవదంకితంబుగ మదీయావస్థలు న్బ్రోవ నీ
స్తవరాజంబు రచించి నే డిది మహాత్మా నీకు సర్పించితిన్
సవరింపం జను దేవ దీనజనపోషా యార్తరక్షామణీ! ౧౦౦

సంపూర్ణము.

# శ్రీకృష్ణునకు సత్యభామ వ్రాసిన ఉత్తరం.

—♦ రేగుప్తి – కళ్యాణి – రాగం ♦—

( హాయిరీ యీరాగములతో చదువవలెను )

శ్రీమద్రమా రమణీ మణీ వినిద్రిత మానసోల్లసిత విద్రుమ లతా సమంచిత హరిద్రవనీ ప్రసూన లీలావిశేష సుభద్రి యళీవిలోల విలాస భాసితులైన॥ ౧

సకల చరాచర జంతు సముదయ సమేత చాతుర్వర్ణ్య ప్రకార చమత్కార సముచిత సకల ప్రాణి కలప్రపంచ సంచయ సమావేశ సంభవ సంభరిత సమస్త హేతుకారణ ప్రధాన పురాణ పూరుషులైన॥ ౨

విలయకాల కరాళ కాలప్రభా సమేత యతులిత వలాహక విశేష జాల వినీల మణిప్రభా నిభశుభాంగులైన॥ ౩

శ్రీదేవకీదేవి సద్గర్భసమంచిత నదీనాయక రాకానిశాకరులైన॥ ౪

మత్ప్రాణనాయకులైన॥ ౫

శ్రీకృష్ణమూర్తి వారి నవీన భువన జనిత సమాన మానిత నవ్య కమనీయ దివ్య భవ్య శ్రీపాదంబులకు నిత్య సత్యవ్రత సత్యభామా మణి యత్యంత నితాంత సంతత సంతసిత సహిత విహిత స్వాంత సమేత ప్రశస్తహస్త సహస్ర పత్రాంజలి పుటఘటిత నికటతట నిటలమై యనేక నమస్కార సహస్రంబు లొనరించి వ్రాసికొనిన విజ్ఞాపన పత్రిక॥ ౬

ఇచ్చటభవత్కటాక్షాయత్తీణ వీక్షణ విశేష అస్మత్కనక నికేతనం బఖిలంబు నిత్యంబు శుభంబున నొప్పియున్నయది॥ ౭

అచ్చట తమదగు అశేష శాశ్వత సకలసామ్రాజ్య లక్ష్మీవిలాస విశేషధైర్యస్థైర్య శౌర్య విజయ గజ ఘటాశ్వ భట ప్రకటిత

సకల పరివార శుభవిభవము లనుదినము వ్రాయించి పంపిం
చెద రనినెపంబున నెదురు చూచుచున్నదాన॥ ౮

తరువాత ఘనుండు మజ్జనకుండగు సత్రాజిత్తు మహనీయ మానిత
శమంతకమణిసహితంబు గ్రమంబున న్గొని సాలంకృత కన్యా
దాన పూర్వకంబుగా నందం బగు కందుక మందిచ్చు చందం
బున సందడిగొని సుందరవదనారవింద నగు నన్ను తమకు
సమర్పించినదిమొద లనేకకాల మలవిగాని వలపు నెలకొని
నిలుపజాలకున్న నన్ను జెన్నొందవ నున్నతంబగు సాదరాలింగ
నంబు జేసి॥ ౯

క్రొంచెము నించువిలుకాని నెంచక మించి యద నెంచి యించుమించు
లేని పంచశరుని కదనంబు సహించి భ్రమించి నన్నతులగతుల
రతుల నలరంజేసి॥ ౧౦

అంతట నిసుమంత వైరంబున పంతగించి యంతకంతకు నాదగు చెంత
బాసి యత్యంత సంతసంబున రుక్మిణీకాంతయుం దెంతయు
బద్ధానురాగులై యుంటిరి॥ ౧౧

ఇచ్చట వెలగల జాబిల్లి శిలల వెల్లువలై యల్లుకొని వెదజల్లి చల్లగ
నివ్వటిలు కమ్మనిరత్నంబు లనేకంబు లిమ్ముగ నిర్మించి యొంచ
దగిన కాంచన సముంచిత హర్మ్యాంతరంబున॥ ౧౨

నిగనిగ ల్గులుక తళుకుతళుక్కన ననల్పశిల్పికల్పిత అతులిత లతా
వితాన విలాసంబుల బెళుకుగులుకు సుకరంబులగు ముకురంబు
లనేకంబులు నలుదిక్కుల వెలుంగ॥ ౧౩

ఇంపగు గపురంపువాసనల బెంపుసొంపు సంపాదింప సుగంధచందనా
గరు లాదిగా గల బంధురంబులగు పరిమళంబు లిమ్మల ఘు
మ్మని చలింప॥ ౧౪

జిగజిగలాడు జిగిబిగి నిగనిగల్గులుకు తొగలరాజాలవెల్గు నగిషీ విలాసం
బుల నుల్లసిత లతాపుంజంబుల ధగధగ మెరయు మగరాల

నెగడు సరిగెంపు జిగిసొంపు కనకంపు పవడంపు గోళ్ళమంచం
బునం దతులితవిలాసంబగు హంసతూలికాతల్పంబున॥ ౧౫

వెల్లువలగు చల్లసి మల్లెసుమంబులు నెల్లెడల కొల్లలుగా జల్లించి॥ ౧౬

పసప్పాడు తేటయగు గొజ్జంగి నీటను పాటవం బగు పన్నీటనీటిని
సూటిగా మజ్జన మాడి॥ ౧౭

హాయల్ గుల్కు మేతా గులాబీ కళల్ జిల్గుచెల్వందు జల్తార్ని లామా
పసందా జరీచలువపావడ ధరించి॥ ౧౮

చలువయగు చల్లని చలువరాముల్కు నిగ్గు నిగారింపుమేల్బావల జల్తా
జరీ కావిముఖమాల్ హాయల్ జాబరా బెళ్కుసరిగంచు
చీరె న్విలాసంబుగా గట్టి॥ ౧౯

బంగరు రంగు బెడంగుసంగతంబగు హొరంగు చెంగావి జల్తార్చు కే
కంగులం దీర్చు శృంగారమహాపై ఠీణే రవికయు దొడంగి॥ ౨౦

నిస్తులప్రశస్త కస్తురి నిటలస్థలంబున నిస్తుగ దిలకం బొనర్చి ౨౧

సాంకవమగు మృగమదపంకసంకలిత పునుగు జవ్వాదిగంధంబుల కను
గుణం బగు చందనాగరు లాదిగా గల బంధురంబు లగు పరిమ
ళంబులు నలంది॥ ౨౨

నవ్యభవ్యకమనీయదివ్యాభరణభూషితస్వాంతమరాక కెదురు జూచి నిదుర
మొదవిన సదనంబున శయ్య నొరిగి మది నొదవిన మదన విక
రంబు కుదురుపరుచుకొని నిదురించి యున్నంత॥ ౨౩

మీ రిచ్చటికి వచ్చి మచ్చరంబున పెచ్చుపెరిగి పచ్చవిల్తుని పనికి హెచ్చ
రిక జేసి నిచ్చమెచ్చునచ్చునట్లు స్వేచ్ఛా విహారంబుల ముచ్చ
టించి కరంబుల కరంబు లురంబు లురంబు లూరువు లూరువు
గలసి మలసి దెమల్చి చుకుచురుక్కన నధరంబు రదనంబు
నొక్కి మక్కువ నెక్కొన పక్క బాయక చొక్క చెక్కిలి
నొక్కి గబ్బిసిబ్బెపు నిబ్బరంపు టుబ్బుగుబ్బచన్నులు గొబ్బు

గుదియచదియ నదిమి యొదవిన మదన కదన బోధన భేదనాది సాధనంబుల వదలక కదిసి యలసి సొలసి తడసి తుద కనేకగతుల రతుల దేల్చినవిధంబునస్వప్నంబయ్యె॥ ౨౪

అంతట మేల్కాంచి దిగ్గున లేచి నలుదిక్కులు గలయ బరికించిభవద్వి లాసంబుగానకయోచించి నివ్వెరపడి చూచుచున్నంత॥ ౨౫

కమ్మనగు తమ్మితెమ్మెర నిమ్మగు తుమ్మెదలు ఘుమ్మురుఘుమ్మని నెమ్మనంబు సొమ్మసిల దిమ్మరించి దుమ్ము గలుప॥ ౨౬

అద నెరిగి కోదమరాచిల్కకదుపు లెద మీరి మది దిగులొదవ రొదలు చేయసాగ॥ ౨౭

అరవిరివిరజాజి తరుల విరుల దొరని నెరసి మెఱసి యరసి కేరి మీరి కోరి శారికలు పరాకు దెల్పి చిరాకుసేయ॥ ౨౮

సరాళంబులగు మరాళజాలంబులు కలనాదకృత తాళ కలనంబుల విరాళినొందజేయ॥ ౨౯

విలాస లాస్య హాస్య గాన షడ్జంబుల కేకులు మూకలుగట్టి చికాకు సేయ॥ 30

మల్లెసుమసముదయంబుల చేకొని కొల్లలగు పరాగంబుల రాగంబుల నాని యాని యమునా భువన జనన వీచికానికర శీకర తుందిల కందళిత మందానిల మల్లనల్లన నుల్లాసంబున నివ్వటిలి తల్ల డిలజేయ॥ 3౧

చందురుని కాకకు మనంబు చిందర వందరై కంది కుందుచున్న సమ యంబున పొంచి పొదనుంచి మించి లంఘించి మేల్మెలంచు తమకించి యించువిల్కాడ్రష్టి సుమశర పరంపరలు సంధించి లక్షించి నిగుడించి వంచించి చనినంత॥ 3౨

మనోజాత వేదనానల జనిత జ్వలన జ్వాలా పరివృతనై పరితపించి తల వంచి యోచించి నేదియుం దోచక భ్రమించి వలపు నిలుప నలవిగాక మెల్లన తల్పంబున మేను[illegible]॥ 33

శిలీముఖంబులు శిలీముఖంబులయ్యె అశుగంబు లాశుగంబులయ్యె పుండరీకంబులు పుండరీకంబులయ్యె శిఖిసముదాయంబు శిఖిసముదాయంబయ్యె వితానంబులు వితానంబు లయ్యె సాధనంబులు సాధనంబులయ్యె గాన నీయాపదలకు నోపజాలనని నీకాముకీ ధర్మమర్మ కర్మ ప్రవీణ పారీణు లనియు నవరసరసికశిఖామణు లనియు శ్రీశ్రీశ్రీ తులగాముపురినివాసులనియు బెహరావంశ పయఃపారావార రాకాసుధాకరుడనియు అనంతరామయ్య పట్నాయక కవివరు నేలిన శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాలు లనియు మంత్రార్థన గ్రైకొన కర్త లనియు భావాభావవివేకపరిపూర్ణు లనియుమ్మృదుమధురచతుర వచనరచనవాచావిశారదులనియు సర్వజ్ఞులనియు నాదగు దురవస్థలన్నియు బ్రాయుట కలవిగాక విస్తరించి వ్రాయలేదు. చిత్తగించి తత్తరంబున విచ్చేతు రని ప్రార్థన చేయుచున్నదాన.